# ఈశ్వరా పరమేశ్వరా

ఈశ్వరా పరమేశ్వరా
జగదీశ్వరా కరుణింపరా
శాశ్వతుడవని వేడితిని
విశ్వాస ముంచర ఈశ్వరా!

ముందు జేసిన పూర్వకృతములు
ఇందుబాపుము ఈశ్వరా!
పొందుగా మీ పాదపద్మము
జెందియుంటిని ఈశ్వరా!

కపట విద్యలు నేబుచి పొట్ట
గడుపుచుంటిని ఈశ్వరా!
నెపము లెన్నక నన్ను
నీకృప నేలుమీ పరమేశ్వరా!

ఆరుగురు శత్రువులు నాపై
క్రూరమెంచిరి ఈశ్వరా!
పరమమత్రముచేత శత్రువుల
నణచవలె పరమేశ్వరా!

తొమ్మిదిద్వారముల కొంపిది
నమ్మనేటికి ఈశ్వరా!
బొమ్మలాట పాలుచేసి
బ్రోవకుంటివి ఈశ్వరా!

మూడుగుణములు విడువజాలక
మోసపోతిని ఈశ్వరా!
వేడ్కతో నీ మాయదాట
నుపాయమేదో ఈశ్వరా!

చంక దుడ్డెము కింకరులకు
జంకనేరను ఈశ్వరా!
అంకమందునజేర్చి సద్గురు
శంకదీరచర ఈశ్వరా!!

భక్త రామదాసు లాగానే ఎడ్లరామదాసు పేరు వినని వారుండరు అని "శ్రీ ఎల్లోరా" గారు తెలియచేస్తున్నారు. ఈ పాట ఎడ్లరామదాసు వారిదే అని తన "మధురకవితలు" అనే రచనలో ఎల్లోరాగారు పేర్కొన్నారు